తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
23 మే 2024
సంపుటి : 01
సంచిక : 355
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# విపక్షాలకు అధికారమిస్తే జన్‌ధన్ ఖాతాలు కట్

- మీ నగదును బదిలీ చేసేసుకుంటారు
- విపక్ష కూటమి క్యాన్సర్ కన్నా డేంజర్
- 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించా
- యూపి ప్రచారంలో ప్రధాని మోదీ హెచ్చరిక

**తరంగాలు-లక్నో,**

ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే జనధన్ బ్యాంక్ ఖాతాలు మూసి వేసి అందులోని నగదు లాగేసుకొంటాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ప్రభుత్వ హయాంలో పేదవారి కోసం దాదాపు 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించానని తెలిపారు. బుధవారం ఉత్తరప్రదేశ్ లోని శ్రావస్థిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆ ఖాతాలన్నీ ప్రతిపక్షాలు మూసి వేస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశాయి. ప్రధానిగా తాను దేశంలో ప్రతీ గ్రామానికి విద్యుత్ సరఫరా తీసుకు వచ్చానన్నారు. అదే ప్రతిపక్షం అధికారంలోకి వస్తే మాత్రం ఆ యా గ్రామాలన్నీ విద్యుత్ కోతల ద్వారా చీకటిలోకి నెట్టేస్తాయని విమర్శించారు. ఇక ప్రతీ ఇంటికి తాను కుళాయి ద్వారా నీళ్లు అందించానని గుర్తు చేశారు. -మిగతా 2 లో





# చేసిన పనులు చెప్పుకోలేక ఓడాం



- కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారు
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**తరంగాలు-నర్సంపేట,**

మా ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనులు చెప్పుకోలేక.. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి కూడా యువతకు దూరమయ్యాం. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచి కూడా వారికి దూరమయ్యాం. ఇలా చేసింది చెప్పుకోలేక ఓడిపోయామన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్- నల్లగొండ --ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈ ఎన్నికలతో ఫలితంలో ప్రభుత్వం కూలిపోయేది లేదు. తారుమార అయ్యేది లేదు. 6 నెలల క్రితం అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కేసీఆర్‌తో సహా అందరం ప్రతి నియోజవర్గంలో పర్యటించాం. దయచేసి మోసపోకండి.. గోసపడుతామని చెప్పాము. కానీ ప్రజలు కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుతం వ్యవసాయం పరిస్థితి ఏంటో ఆలోచించండి. -మిగతా 2 లో

# మారిన టిఎస్ ఆర్టీసీ పేరు



- ఇకనుంచి టిజిఎస్ ఆర్టీసీగా మార్పు

**తరంగాలు- హైదరాబాద్,**

తెలంగాణ ఆర్టీసీ పేరులో మార్పు చోటుచేసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు టీఎస్ ఆర్టీసీగా కొనసాగగా.. ప్రస్తుతం -మిగతా 2 లో

# శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్



- ప్రత్యేక దర్శనం చేయించిన అధికారులు
- రంగనాయక మండపంలో వేదాశీర్వచనం
- ఇరు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వెల్లడి

**తరంగాలు-తిరుమల,**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారికి మెక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద టీటీడీ అధికారి హరీంద్రనాథ్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.రేవంత్ రెడ్డి ఉదయం శ్రీవారికి తన మనవడి పుట్టువెంట్రుకల మెక్కు చెల్లించుకున్నారు. అనంతరం -మిగతా 2 లో



## ధాన్యం కొనుగోళ్లలో కదలని అధికారులు

-వర్షాలు పడతాయని హెచ్చరికలు
- సన్నాలకే బోసన్ అంటూ మెలిక పెట్టడం సరికాదు
-బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,
తుఫాన్ ప్రభావంతో వచ్చే మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మాత్రం రోజుల తరబడి వడ్లు కొనకపోవడం వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ -మిగతా 2 లో



# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

- ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లు కొనాల్సిందే
- ధాన్యం సేకరణకు కేంద్రం సిద్దంగా ఉంది
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**తరంగాలు-హైదరాబాద్,**

రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఇప్పుడు ఆగస్టు 15లోగా అమలు చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. సన్న వడ్లకే బోనస్ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని చెప్పారు. చాలా తక్కువ మంది రైతులే సన్న రకం పండిస్తారని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వాటిని కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఈ ప్రభుత్వం బోనస్ పేరుతో అన్నదాతలను మోసం చేసింది. కేంద్రం అన్ని రకాలుగా వారికి అండగా ఉంది. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాలని కేంద్రం ఒప్పందం కుదుర్చుకుంది. గతంలో భారాస, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం -మిగతా 2 లో




# మరోమారు అధికారం ఎన్‌డిఎదే

- భారత్ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుదల
- బీజేపీ 305 సీట్లు గెలుచుకుంటుంది
- అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్ అంచనా

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికలు తుది దశకు వచ్చాయి. మరో రెండు విడతల్లో దేశంలోని 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు ముగియనున్నాయి. అయితే, ఈ సారి ఎన్నికల్లో మొత్తం అంకెల చుట్టూ తిరుగుతోంది. బీజేపీ స్వయంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమి మొత్తంగా -మిగతా 2 లో

# మారిన టిఎస్ ఆర్టీసీ పేరు

(మొదటి తరువాయి)

టీజీఎస్ఆర్టీసీగా మారింది. ఇటీవల ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇక నుంచి నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, లెటర్ హెడ్‌లపై టీఎస్‌కి బదులు టీజీగా పేర్కొనాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం అనుమతి ఇస్తూ గెజిట్ జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, ప్రభుత్వ పరంగా టీఎస్‌గా రాసే విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని మార్పు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కేంద్రం అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటగా మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి టీఎస్ తొలగించి టీజీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మార్పులు చేయగా.. తాజాగా ఆర్టీసీ సైతం టీజీఎస్ ఆర్టీసీగా మార్పులు చేసింది. సంస్థ ఎండీ సజ్జనార్ సైతం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చడం జరిగిందన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సిఎం రేవంత్



(మొదటి తరువాయి)

ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందేశారు.తెలంగాణరాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచెప్పారు.సంప్రదాయ దుస్తులు ధరించి భార్య, కూతురు, మనవడు, అల్లుడితో కలిసి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకంటే ముందు ఉదయం తన మనవడి పుట్టెటెంటుకలను స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంతో మంచి సత్సంబంధాలు కలగి ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించానని రేవంత్ చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ వంతు సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సైతం సహకరిస్తుందని ప్రకటించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో నీటి సమస్యలు తీరాయన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణతో పాటు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని కోరుకున్నానని సీఎం రేవంత్ చెప్పారు. తిరుమల వెంకన్నను దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తిరుగుపయనం అయ్యారు. తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు. రేణిగుంట నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు.

# బోనస్‌తో వడ్లు కొనేందుకు ఎందుకు జాప్యం

(మొదటి తరువాయి)

చేస్తున్నాయి. ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా, కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్‌యార్డుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొనేందుకు మరో 2 నెలలు పడుతుంది. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే బాధ్యులు ఎవరని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బోనస్ ఇచ్చి కొనడానికి మీకు బాధ ఏంటని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణ రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుల్ని దగా చేసిందన్నారు. కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పారు? వరికి క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని చెప్పి యే ఒకటి కూడా అమలు చేసేలా లేదన్నారు. రైతులను నయవంచన చేసి అధికారం లోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు పెడుతూ ప్రజలకి మాత్రం పంగనామాలు పెడుతుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతుందన్నారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసినందుకు రైతులకు చేయి ఇస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎంత ధాన్యం పండిన యే రకం అయినా కేంద్రం కొంటుంది? రైతులకు అండగా కేంద్రం ఉంటుంది? డబ్బులు చెల్లిస్తుందన్నారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది .. దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం మేరకు 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఖరీఫ్ సీజన్ ది రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదన్నారు. రబీలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందం చేసుకుంటే 33 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించింది ఈ ప్రభుత్వం అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తిన ? కొనుగోలు మాత్రం నామ మాత్రంగా నత్తనడకన నడుస్తుంది?రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విపక్షాలకు అధికారమిస్తే

# జన్‌ధన్ ఖాతాలు కట్

(మొదటి తరువాయి)

అయితే ఇంటికి దూరంగా నీటి కుళాయిలు ఏర్పాటు చేయ గల నైపుణ్యంలో ప్రతిపక్షాలు పేరు సంపాదించాయని చెప్పారు. ఇక 4 కోట్ల మంది పేద ప్రజలకు కోసం నిర్మించిన ఇళ్లు.. ఎస్పీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ల ఓటు బ్యాంక్‌కు కట్టబెడతారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేసినా.. దానికి విరుద్ధంగా చేయడం ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల ప్రత్యేకత అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే.. ప్రస్తుతం జైల్లో ఉన్న తీవ్రవాదులందరని.. ప్రధానమంత్రి తన నివాసంలో బిర్యానీ తినేందుకు ఆహ్వానిస్తారన్నారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యంగ్య బాణాలు సంధించారు. వీరిద్దరు పాల్గొంటున్న బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చిన కొన్ని వీడియోలను తాను చూశానని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సభలకు హాజరయ్యేందుకు ఈ రెండు పార్టీలు ప్రజలకు నగదు పంచి పెడుతున్నాయని.. అందుకే వారంతా వస్తున్నారని మోదీ విమర్శించారు. ప్రజలకు నగదు ఇవ్వకుండా ర్యాలీలకు తీసుకు రావాలని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నేతలకు ప్రధాని మోదీ సూచించారు. అయితే వాళ్ల పరిస్థితి ఇలా ఉంటే.. వారు మీ కోసం ఏం పని చేస్తారంటూ ప్రజలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు. అలాగే విపక్ష ఇండియా కూటమి క్యాన్సర్ కంటే ప్రమాదకారి అని, అది



వ్యాపిస్తే దేశాన్నే నాశనం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. విపక్ష ఇండియా కూటమికి మతతత్వం, తీవ్ర జాతి వివక్ష, బంధుప్రీతి వంటి వ్యాధులున్నాయన్నారు. ఇవి క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన వ్యాధులన్నారు. మోదీ దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ఇళ్ళు ఇచ్చారని, ఇప్పుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించిన ఇళ్లను గుంజుకుని వాటిని తమ ఓటు బ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారని విమర్శించారు. మోదీ ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్ కనెక్షన్లను కట్ చేసి మళ్లీ చీకట్లోకి తీసుకువెళతాయన్నారు.

# చేసిన పనులు చెప్పకోలేక ఓడాం

(మొదటి తరువాయి)

ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అందమైన నినాదాలు ఎక్కడున్నాయో ఆలోచించండి. నాకు ఓటు వేస్తే 2 లక్షల రుణమాఫీ దస్త్రంపై డిసెంబర్ 9న తొలి సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు. అర్జంట్‌గా బ్యాంక్‌కు వెళ్లి 2 లక్షల రుణం తెచ్చుకోవాలని కూడా సూచించారు. డిసెంబర్ 9 పోయింది.. మరో పది రోజులు అయితే జూన్ 9 వస్తది. ఆరు నెలలు గడిచిపోతది. తొలిరోజే సంతకం చేస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని గ్రాడ్యుయేట్లను కేటీఆర్ కోరారు. రైతు భరోసా 15 వేలు ఇస్తా.. భూయజమాలకు కాదు కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తానని రేవంత్ నమ్మబలికాడు. రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తానని అన్నాడు. కౌలు రైతులకు రైతు భరోసా రాలేదు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు. రెండోసారి కూడా వాడి చేతిలో మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ పరీక్ష ఫీజు రూ. 20 వేలు చేస్తరని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు. విచక్షణ కలిగిన విద్యావంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. సమాజానికి దిక్సూచిగా ఉంటూ, దిశానిర్దేశం చేసేది మీరే.. మీరు కూడా మళ్లీ మోసపోతారా..? లేదా మేల్కొని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి అవకాశం ఇస్తారా..? ఆలోచించుకోవాలి. బీఆర్ఎస్ తరఫున రాకేశ్ రెడ్డికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. రాకేశ్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టారని అన్నారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టుడు, వెకిలి పనులు చేసుడు కాంగ్రెస్ అభ్యర్థి లక్షణం. దందాలు చేయడం, బెదిరించడం వంటి కేసులు నమోదైనట్లు కాంగ్రెస్ అభ్యర్థి అఫిడవిట్‌లో ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో 56 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆడపిల్లల ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసులు, అనుమతి లేకుండా అమ్మాయిల ఫోన్ నంబర్లను ఫేస్‌బుక్‌లో పెట్టిన కేసులు, బ్లాక్ మెయిల్ చేసిన కేసులు.. ఇలా 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. కాబట్టి అభ్యర్థుల గుణగణాలు చూడాలి. మండలిలో వైట్ కాలర్ వర్కర్ ఉండాల్నా.. బ్లాక్ మెయిలర్ ఉండాల్నా ఆలోచించండి. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే నర్సంపేట యువత తరఫున రేపు మండలిలో గల్లా పట్టి అడిగే పరిస్థితి మాత్రం ఉంటదని అన్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడా అని ప్రభుత్వాన్ని నిలదీసే వాయిస్ ఉంటది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరు రైతు బిడ్డలుగా, విద్యావంతులుగా మోసాన్ని గ్రహించి ఓటేయకపోతే నష్టపోయేది మీరే. నోటిఫికేషన్లు ఇవ్వకపోయిన పట్టభద్రులు ఓటేశారు అని ప్రభుత్వం అనుకుంటది. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఇవ్వకపోయినా మాకు ఓటేశారు అనుకుంటారు. ఒక్క పరీక్షకు కూడా ఫీజు ఉండదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టెట్ ఫీజు రూ. 400 ఉండే. ఇప్పుడు రూ. 2 వేలు అయింది.

# మరోమారు అధికారం ఎన్‌డిఏదే

(మొదటి తరువాయి)

400 కన్నా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈసారి బీజేపీ కేవలం 200 కన్నా తక్కువ స్థానాలకే పరిమితమవుతుంది, ఇండియా కూటమి 300 స్థానాలను కన్నా ఎక్కువ గెలుచుకుని అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కూడా బిజెపి 300కు పైగా సీట్లను గెల్చుకుంటుందని విశ్లేషణ చేశారు. ఈ క్రమంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 305 గెలుచుకుంటుందని అమెరికన్ పొలిటికల్ సైంటిస్ట్, గ్లోబల్ పొలిటికల్ రిస్క్ కన్సల్టెంట్ ఇయాన్ బ్రెమ్మర్ మంగళవారం జాతీయ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచ రాజకీయ దృక్కోణం లో భారత సార్వత్రిక ఎన్నికలు స్థిరంగా కనిపించే ఏకైక విషయమని, మిగతావన్నీ అమెరికా ఎన్నికలతో సహా సమస్యాత్మకంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయాలు నిశ్చితిలో ఉన్నాయని అన్నారు. ప్రపంచీకరణ కంపెనీలు కోరుకున్న విధంగా జరగడం లేదని చెప్పారు. రాజకీయాలు ప్రపంచ మార్కెట్లోకి ప్రవేశించడం..యుద్ధాలు, యూఎస్-చైనా సంబంధాలు, అమెరికా ఎన్నికలు అన్ని ఇందులో భాగమే అని అన్నారు. ఈ ఒత్తిళ్లు మరింత ప్రతికూలంగా ఉన్నాయని, వాస్తవానికి రాజకీయంగా స్థిరంగా కనిపించే ఏకైక విషయం భారతదేశ ఎన్నికలే అని, మిగతావన్నీ సమస్యాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఏడు దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 295-315 సీట్లు గెలుస్తుందని అంచనా వేశారు. ఇదిలా ఉంటే ప్రముఖ ఎన్నికల వ్యూహాకర్త ప్రశాంత్ కిషోర్ కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. 2019లో సాధించిన సీట్లకు అటూ ఇటూగా లేదా, దాని కన్నా కొన్ని స్థానాలు ఎక్కువగా బీజేపీ గెలుచుకుంటుందని, ఆ పార్టీ చెప్పినట్లు 370 సీట్లు సాధించలేదని చెప్పారు. ప్రపంచంలోని పలు దేశాల్లో ఎన్నికలు ఉన్నాయని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ సున్నితమైన ఎన్నికల ప్రక్రియను కలిగి ఉందని బ్రెమ్మర్ ప్రశంసించారు. బలమైన ఆర్థిక పనితీరు, స్థిరమైన సంస్కరణలతో మోడీ మూడోసారి గెలవబోతున్నారని అన్నారు. దశాబ్దాలుగా భారత్ పనితీరును పలు దేశాలు తక్కువగా చూసినప్పటికీ, ప్రస్తుత అమెరికన్ సీఈఓలు భారత్ వస్తున్నారని, తాము వృద్ధిని చూస్తున్నామని, భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడాన్ని చూశామని, బహుశా 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించొచ్చని ఆయన అన్నారు. మిగిలిన దేశాలతో తన స్నేహాన్ని నిర్వహిచే విషయంలో భారత్ శక్తివంతంగా మారడాన్ని ప్రపంచం చూస్తోందని చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్లలో కదలని అధికారులు

(మొదటి తరువాయి)

రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు కల్లాల్లో పడిగాపులు కాచే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తడిసిన వడ్లతో సహా అన్ని వడ్లను కొంటున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉందన్నారు. చిన్నకోడూరు కేంద్రాల్లో రైతులు 20 రోజులుగా వేచి చూస్తున్నారని చెప్పారు. ధాన్యం ఒకటికి రెండుసార్లు తడిసి మొలకెత్తింది. ధాన్యం రైస్ మిల్లుకు వెళ్లాక తేమ శాతం ఎక్కువ ఉందని, మొలకెత్తిందని కొనడం లేదని పేర్కొన్నరు. ఒక వేళ కొన్నా తరుగు తీసేయడం వల్ల సంచికి మూడు కిలోలు కోతపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. తరుగు లేకుండా వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు రైతులతో మాట్లాడినప్పుడు ఇంటి అవసరాలకు మాత్రమే సన్న వడ్లు పండిస్తామని, మిగతా వడ్లన్నీ దొడ్డువడ్లేనని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం సన్నవడ్లకే ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో 3,38,389 ఎకరాల్లో వరి సాగయింది. 3 లక్షల 29 వేల ఎకరాల్లో దొడ్డు రకం వేశారు. 16 వేల ఎకరాల్లో మాత్రమే సన్నరకం వేశారు. రూపాయికి 95 శాతం దొడ్డువడ్లు పండించే వాళ్లకు బోనస్ ఎగ్గొట్టి , కేవలం ఐదు శాతం సన్నబడ్లు పండించే వాళ్లకు బోనస్ ఇస్తామనడం రైతులను దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రెండు మూగజీవాలు బలి








**-తెగిపడ్డ విద్యుత్ వైరు.... పాడి గేదెలు మృతి**
**-నాంచారి మదూరు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు**

తరంగాలు/తొర్రూర్

తెగిపడ్డ విద్యుత్ వైర్లు తాగి పాడి గేదెలు మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని నాంచారి మదూర్ గ్రామంలో జరుగగా బుధవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో వెలుగులోకి వచ్చింది. బాధితుని వివరాల ప్రకారం నాంచారి మదూర్ గ్రామానికి చెందిన బంగారి సోమయ్య అనే రైతు తనకు ఉన్న రెండు పాడి గేదెలను మేత కోసం తన వ్యవసాయ భూముల వద్దకు తీసుకెళ్లగా వ్యవసాయ భూావముల వ్ద విద్యుత్ వైరు తెగిపడ్డ విషయాన్ని గమనించలేదని గేదెలు మేతమేసున్న క్రమంలో తెగిపడ్డ విద్యుత్ వైర్లు తాకి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందినవి. ఆ గేదెలను చూసిన రైతు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులుకన్నీరు మున్నీరు అయి బోరున విలపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వ్యవసాయ భవులకు సంబంధించిన విద్యుత్ మోటర్లు నడిచేందుకుగాను విద్యుత్ స్తంభాలు వైర్లను సంబంధిత సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో నిర్మించి వెళ్లారని ఆరోపించారు. ప్రజలు నివసించే ఇండ్ల ప్రాంతాల నుండి వ్యవసాయ బావుల వద్దకు విద్యుత్ లైన్ వైర్లు తెగే ప్రమాదం ఉందని మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని సంబంధిత కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారని బాధిత రైతు బంగారి సోమయ్య మరియు గ్రామస్తులు పేర్కొన్నారు. తాడి గేదెలను పోషిస్తూ వాటి నుండి వచ్చే పాలు, పెరుగు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని సుమారు రెండు లక్షలకు పైగా నష్టం జరిగిందని,ఈ నష్టపరిహారాన్ని విద్యుత్ అధికారులు చెల్లించాలంటూ బాధితుని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి ఇందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు..

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించండి...

**-బిఆర్ఎస్ ఎంఎల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి...**





తరంగాలు ప్రతినిధి/వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గ ఓ సిటీ స్టేడియంతో పాటు కిలా గ్రౌండ్ లో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తో కలిసి బిఆర్ఎస్ ఎంఎల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 3 పై నాకు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని రాకేష్ రెడ్డి అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోరంటల మనోహర్ , పుల్లా రమేష్ , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మంతెన అమరేష్, రవి , రాజు , రమేష్ , అమర్ , కిషోర్ , కార్తీక్, రంజిత్ ,అరుణ్ , ఉదయ్ , శరత్,మహేష్ , హరి , కరుణా , అరుణా , టీనా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పార్టీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ...



తరంగాలు ప్రతినిధి/రాయపర్తి

రాయపర్తి మండలం తిరుమాలయపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.బుధవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి వారి ఇంటికి బాధితుడిని పరామర్శించారు. వెంకన్న ఎలా ఉన్నారు.. ఆరోగ్యం బాగుందా అని ఆత్మీయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఎమ్మెల్యే వెంట మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో బిజెపిని అధిక మెజార్టీతో గెలిపించాలి

**-ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలలో భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, బిజెపి నాయకులు జివికే మనోహర్, నరేందర్, రవి, తదితరులతో కలిసి నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పాల్వంచలోని అనుబోస్ , వివేకవర్ధిని డిగ్రీ కళాశాల , నలంద జూనియర్ కళాశాలల్లో నిర్వహించిన సమావేశాల్లో తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసిన భారత రాష్ట్ర సమితి, ఆరు హామీల పేరుతో అధికారంలో కి వచ్చి హామీలను అటకెక్కించిన కాంగ్రెస్ అభ్యర్థులను కాకుండా ముందు నుండి ప్రజల కోసం తన గళం వినిపిస్తూ భారతీయ జనతా పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని వరంగల్ - ఖమ్మం - నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కార్యాలయాలలో, హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ప్రచారం నిర్వహించారు.

# నకిలీ విత్తనాల కట్టడికి 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు

**-క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ**
**-దుకాణాల్లో, ఏజెంట్లు, మధ్యవర్తుల,ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు**
**-అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. నకిలీ,కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో 21 జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు,మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని అన్నారు.ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు కాని, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. నగరాలతో పాటు మండలల్లో టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ వుంటుందని, పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే గెలుపు..





**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

తరంగాలు ప్రతినిధి/హన్మకొండ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ సమాజం, మేధావులు ఆలోచించి ఓటు వేయాలని,చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే.. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన బిడ్డ, బిట్స్ పిలానీలో చదివిన విద్యాధికుడైన ఏనుగుల రాకేష్ రెడ్డి కె మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జెడ్పి చైర్మన్,ఎంపీ అభ్యర్థి మారేపెల్లి సుధీర్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు .నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న 15 వేల పట్టభద్రులను బిఆర్ఎస్ శ్రేణులు వారిని ప్రత్యక్షంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమాన్ని గమనించాలని ఓటర్లను అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలను, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతి క్లస్టర్ లో ఉన్న గ్రామాలకు ఆ గ్రామాల్లో ఉన్న వారిని భాద్యులను చేస్తూ ఇంచార్జిలను నియమించాలన్నారు.ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు.ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి

-ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

లోకసభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. లోకసభ ఓట్ల లెక్కింపు ను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. లోకసభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల 7, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒకటి, మొత్తం 8 హాళ్లు ఏర్పాటుచేసినట్లు, ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున, ఒక్క ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున అక్కడ 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. పోటీచేసిన అభ్యర్థులు 117 మంది ఏజెంట్ల ను నియమించవచ్చని, ఏజెంట్ల వివరాలు ఫారం 18 లో సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. జూన్ 4 న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని, ఉదయం 5 గంటలకు ఇవిఎం స్ట్రాంగ్ రూంలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, చీఫ్ ఏజంట్లు సమయానికికౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.30 గంటలకల్లా కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. ఏజెంట్లు పాసుల కొరకు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేదని ఆయన అన్నారు. ఈ నెల 13న పోలింగ్ అనంతరం ఇవిఎం యంత్రాలను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ కు తరలించి, 3 అంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు స్ట్రాంగ్ రూంలను సందర్శించవచ్చని ఆయన అన్నారు.వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 27 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 83879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదైనట్లు, జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కొరకు రిజర్వ్ తో సహా 129 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 15 సెక్టార్ లు ఏర్పాటుచేసి, తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించినట్లు ఆయన అన్నారు. ఈ నెల 26న ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటుచేయనున్నట్లు, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండ లోని స్ట్రాంగ్ రూంకు పంపనున్నట్లు, కౌంటింగ్ జూన్ 5 న నల్గొండలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు, నోటా తో కలుపుకుని 53 ఉన్నట్లు, ప్రాధాన్యత క్రమంగా తమ ఓటును వేయాల్సి ఉంటుందని, ఓటు వేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, పోటీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

-వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్
-వైరా నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్సీ ఎలక్షన్ల సన్నాహక సమావేశం వైరాలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మొన్న జరిగిన ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయ రఘురాం రెడ్డి వైరా మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన శబరి గార్డెన్స్ పంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశం లో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు. అశోక్ మాట్లాడుతూ నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొరినారు. తీన్మార్ మల్లన్న ను గెలిపించి చట్టసభలలోకి పంపిస్తే మన గొంతుకై వినిపిస్తాడు నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలబడతారు మన సమస్యను పరిష్కార దిశగా ఆలోచించగల దిటైన నాయకత్వం కలిగిన నాయకుడు మన మల్లన్న అని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్ కేటీఆర్ లను ముచ్చమటలు పట్టించి గడియ తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన నాయకుడు మన తీన్మార్ మల్లన్న అని అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను వినిపించుకుందాం.. ఇండియా కూటమి బలపరిచిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు.

# మిత్రుడి జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం

-యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 307వ రోజు అన్నదాన కార్యక్రమం



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

మిత్రుడి పదవ రోజు జ్ఞాపకార్థంగా తోటి స్నేహితులు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.వరంగల్ జిల్లా,కిలా వరంగల్ కు చెందిన అంకాల సురేష్ ఇటీవల మృతి చెందాడు.అంకాల సురేష్ మాస్టర్జీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో 2013 - 2016 సంవత్సరంలో బి.కం కంప్యూటర్స్ చేశాడు.తమ మిత్రుడు అంకాల సురేష్ 10రోజు జ్ఞాపకార్థంగా మిత్రుల సహకారంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ ములుగు రోడ్డు వద్ద ఉన్న స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు 307వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో చంటి , ప్రదీప్ , వెంకటేష్ , శ్రీధర్ , చందు , రాజేష్ , ప్రశాంత్ , మహేందర్ , రాకేష్ , సుధాకర్ , విజయ్ , ప్రకాష్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

-గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న, మండల తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ జర్నలిస్ట్ సాయి



**తరంగాలు /నర్సింహుల పేట**

రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుండ గాని వెంకన్న, తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ జర్నలిస్ట్ సాయి ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి మీ అమూల్యమైన ఓటును తీన్మార్ మల్లన్నకు వేసి చట్టసభలకు ప్రశ్నించే గొంతును ఆశీర్వదించి పంపాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో తీన్మార్ మల్లన్న ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించారు. క్యూ న్యూస్ వేదికగా సంచలనాలు సృష్టించారు. అక్రమ కేసులు పెట్టిన ప్రతి అడుగు ప్రజల కోసమే ఏ పని చేసిన తనకంటూ గుర్తింపు ఉంటుందని ఎంతో మంది పేదలకు సహాయాలు చేశాడని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలు చేసి 60 కేసులకు పైగా అక్రమ కేసులు పెట్టిన తట్టుకొని ప్రజల కోసం గళం విప్పిన తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బేత మ్మల్ల వెంకన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించండి

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు/తరంగాలు...**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో గల యతి రాజారావు పార్కులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మార్నింగ్ వాకింగ్ చేస్తూ వరంగల్, ఖమ్మం,నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 27వ తారీకు జరిగే పోలింగ్ లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే వెంటా తొర్రూరు పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ం

# బాధితుడికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ...



**తరంగాలు/పరకాల**

పరకాల పట్టణం మాదారం కాలనిలో కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్ ను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా సుధాకర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చల్లా ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి తదితరులు ఉన్నారు.

# నల్లగుట్ట నరసింహస్వామి జయంతి ఉత్సవంలో ఘనంగా జరిపిన నాయకులను



**తరంగాలు/కుత్బుల్లాపూర్**

గాజులరామారం నల్లగుట్ట నరసింహస్వామి జయంతి ఉత్సవంలో భాగంగా నాయకులను ఘనంగా సన్మానించిన ఆలయ ధర్మకర్త ఇంద్రసేనగుప్త , లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవంలో పాల్గొన్న జిల్లా బిజెపి కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి , బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,భానుచందర్ ,రాజు పాల్గొన్నారు.

# నాలా పనులను పరిశీలిస్తున్న రావుల శేషగిరి



**తరంగాలు- కుత్బుల్లాపూర్**

గాజుల రామారం డివిజన్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్ లో జరుగుచున్న నాలా పనులను డివిజన్ బిజెపి నాయకులతో కలిసి పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో ఏఈ కళ్యాణ్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయినాథ్ నేత జివిఎస్ జ్ఞాని ఈశ్వర్ సింగారం మల్లేష్ సునీల్ పాటిల్ అన్నపూర్ణ మురళి, మహేందర్ రెడ్డి , బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# ఆగని మొరం దందా.
# కాకతీయ కాలువకు గండ్లు

తరంగాలు /సంగెం

తీగరాజు పల్లి నుండి మొదలు షాపురం వరకు కాకతీయ కాలువకు అడ్డుగా పోసినమొరాన్ని కొందరు అక్రమార్కులు అక్రమంగా మొరాన్ని తరలించి కాసులు దండుకుంటున్నారు. దీనితో కాకతీయ కాలువకు పొడవునా గండ్లు పడుతున్నాయి కాలువతో తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ జెసిబి లతో మట్టిని తోడుతూ ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పుకు 500 నుండి 800 వరకు అమ్ముకుంటున్నట్లు కాకతీయ కాలువ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. తనకేమీ సంబంధం లేనట్లుగానే వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని కాకతీయ కాల్వను రక్షించే బాధ్యత తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారం అంతా సంబంధిత అధికారులకు తెలిసే జరుగుతున్నట్లు వారికి ఏమైనా ముడుపులు ముడుపుతున్నాయేమో అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని అక్రమమొరం దందా జరగకుండా చూసి కాకతీయ కాలువను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి :

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



వరంగల్– ఖమ్మం–నల్గొండశాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణలో భాగంగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఎన్నికల సిబ్బందికి సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమకు ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐ డి ఓ సి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్ 7 లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్హులైన అందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 70 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 24 వరకు ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో అర్హులైన అందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# ఆగి ఉన్న కారు చిన్నారి ప్రాణాలను మింగేసింది..!

పినపాక /తరంగాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అప్పటి వరకు కళ్ళ ముందుకు ఆడుకుంటూ కనిపించిన చిన్నారి అనంతలోకాలకు వెళ్ళింది. కారు డోర్ లాక్ కావడంతో ఉపిరాడక తుదిశ్వాస విడిచింది. మణుగూరు మండలం సాంబాయిగూడెంలో ఈ విషాదం వెలుగు చూసింది. ఆడుకుంటూ వెళ్లి కారెక్కిన మూడేళ్ల చిన్నారి, కార్ డోర్స్ లాక్ అవడంతో మృతి చెందింది. కల్నీష అనే మూడేళ్ల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారులోకి ఎక్కింది. ఈ క్రమంలోనే డోర్స్ లాక్ అవడంతో చిన్నారి కారులోనే చిక్కుకుపోయింది. ఇంటి పక్కన ఆడుకుంటుందేమో అనుకున్న తల్లిదండ్రులు చిన్నారి ఎంతసేపటికి తిరిగి





రాకపోవడంతో కంగారుపడ్డారు. చుట్టూ పక్కల ప్రాంతాల్లో తల్లిదండ్రులు వెతికారు. అయితే ఫలితం లేకపోయింది. చివరికి ఇంటి ముందు నిలిపి ఉంచిన కారులో కనిపించింది కల్నిషా. వెంటనే కారు డోర్స్ ఓపెన్ చేసి చూడగా అప్పటికే తుదిశ్వాస విడిచింది చిన్నారి. అల్లారు ముద్దుగా పెంచుకున్న మూడేళ్ళ కూతురు విగతజీవిగా కనిపించడంతో ఆ తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాప ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు సాయి, లిఖితాలను ఓదార్చారు. ఈ ఘటనకు సంబంధించి ప్రమాదవశాత్తూ మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రాక్టర్ బోల్తా... యువకుడు మృతి



పినపాక /తరంగాలు

ట్రాక్టర్ బోల్తా పడి గుండాల మండలానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన తాడ్వాయి మండలంలో చోటుచేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం దామరతోగు గ్రామానికి చెందిన మొక్కటి రోహిత్ (26) గత కొన్నేళ్లుగా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. దామరతోగు నుండి ఓనర్ అత్తగారింటికి ముద్దులగూడెం వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో కొడిశెల దాటినంక చెక్కల వొర్రె వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. దానిపై ఉన్న మరో వ్యక్తి దునకడంతో ఆయన క్షేమంగా ఉన్నాడు. డ్రైవర్ తల పై ట్రాక్టర్ బలంగా పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉర్దూ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కి మెమోరండం

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ మజీద్‌తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఘోస్ మొహియుద్దీన్ తదితరులు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ, సమాచార పౌరసంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) జారీ చేసిన వివాదాస్పద జిఓ 239 ద్వారా ఉర్దూ జర్నలిస్టులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణలో ఉర్దూ రెండో అధికార భాష అయినప్పటికీ ఉర్దూ జర్నలిజం భాషాపరమైన వివక్షను ఎదుర్కొంటోందని, రాష్ట్రంలో తెలుగు తర్వాత ఉర్దూ రెండవ అతిపెద్ద మీడియా అని ఆరోపించారు. (టి యూ డబ్ల్యు జె ఎఫ్ ) ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ ప్రకారం, %+.ా%. 239 అక్రిడిటేషన్ కార్డ్ ఆమోద ప్రక్రియలో ఈక్వలైజేషన్ అనే దశాబ్దాల నాటి పద్ధతిని రద్దు చేసింది. ఉర్దూ జర్నలిస్టులకు 2014 వరకు మండల స్థాయి అక్రిడిటేషన్ కార్డులు మంజూరయ్యాయి. భాషా భేదం లేకుండా జర్నలిస్టులందరినీ సమానంగా చూసే ప్రభుత్వం తెలుగుతో సమానంగా ఉర్దూ జర్నలిస్టులకు మండల స్థాయి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసింది. అయితే, ప్రభుత్వ జి.ఓ. 239 మరియు రాష్ట్రంలోని ఉర్దూ జర్నలిస్టులకు మండల స్థాయి అక్రిడిటేషన్ కార్డులను నిలిపివేసింది. ఇదిలా ఉంటే తెలుగు జర్నలిస్టులు మండల స్థాయి అక్రిడిటేషన్ కార్డు సౌకర్యాన్ని అనుభవిస్తున్నారు. %+.ా% 239 రాష్ట్ర మీడియా



అక్రిడిటేషన్ కమిటీ (%ాహీూజ%) మరియు డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ ( డి ఎమ్ ఏ సి)లో అన్ని తెలుగు సంఘాలు, ఫోటోగ్రాఫర్లు, వీడియో కెమెరామెన్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించింది. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రధాన మీడియాను పట్టించుకోలేదని, ఉర్దూ మీడియాను కమిటీలో చేర్చలేదన్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌కు చెందిన ప్రతినిధులను ఎస్‌ఎంఎసి, డిఎంఎసిలలో చేర్చాలని లేదా కనీసం ఉర్దూ జర్నలిస్టులను ఎస్‌ఎంఎసి, అన్ని డిఎంఎసిలలో నామినేట్ చేయాలని కోరారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తామని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి







–జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

వరంగల్– ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్– ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై ఉప ఎన్నికలు జరిగే జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడిగగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 59 పోలింగ్ కేంద్రాలు, ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని, అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోసిపి అంబర్ కిషోర్ ఝూ, ,రెవెన్యూ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, ట్రైని ఐపీఎస్ శుభం, కాలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

–స్వయం ఉపాధిని ఎంచుకున్న యువకులను అభినందించిన ఎమ్మెల్యే

తరంగాలు– వనపర్తి



వనపర్తి పట్టణం కొత్తకోట రూట్ లో పెద్దమందడి మండలం అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ ఏర్పాటుచేసిన అభిరుచి రెస్టారెంట్ ను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడి ప్రారంభించారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి కోసం ఎదురుచూస్తూ తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఉన్నంతలో వ్యాపారాలు చేసే యువకులు పలువురికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు చేసే పనిపై శ్రద్ధ ఉంచి చేస్తే ఎలాంటి పని అయినా మనకు మంచి భవిష్యత్తును ఇస్తుందని ఆయన పేర్కొన్నారు రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ ను ఆయన అభినందించారు.ట ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, లక్ష్మి రవి యాదవ్, %శ్రీఅఎ% కృష, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా గన్నపురం సింగిల్ విండో డైరెక్టర్ మండల యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి, బొంబాయి మన్నెంకొండ, చుక్క రాజు, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, సత్య శీలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత...

**-బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడేలి**

**-రాష్ట్ర జీవ వైవిధ్య మండలి, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక, వన సేవా సొసైటీ హరిత స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జీవవైవిధ్య పరిరక్షణ అవగాహన సదస్సు....**





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

జీవవైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత అని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బుధ వారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ జీవ వైవిధ్య మండలి, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక, వన సేవా సొసైటీ ఇతర హరిత స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీవవైవిధ్య పరిరక్షణ అవగాహన సదస్సు కు కమీషనర్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ జీవవైవిధ్యమే మానవ మనుగడకు ఆధారం ఈ వైవిధ్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజం లోని ప్రతి ఒక్కరి పై ఉందని, భూగ్రహంపైన ఉన్న అద్భుత జీవవైవిధ్యాన్ని ప్రస్తుత తరం సంరక్షించి రాబోయే మన వారసత్వానికి అందించాల్సిన గురుతర బాధ్యత మనందరి పైన ఉందన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ లో భాగం గా మొక్కలను నాటారు. ఇంద్రజాలికుడు జయకర్ ఆధ్వర్యం లో స్నేక్ అవేర్నెస్ షో నిర్వహించడం జరిగింది అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కల ప్రదర్శన- విక్రయం, ప్రకృతి మిత్ర, సేంద్రియ సాగు, పండ్లు సిరి ధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన విక్రయమేళా, ఈ వెహికల్స్ స్టాల్ లను కమీషనర్ ప్రారంభించారు.ఇట్టి అవగాహన కార్యక్రమం లో బల్దియా అదనపు కమిషనర్ అనీసూర్ రషీద్ హార్టికల్చర్ అధికారి రమేష్ ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ, జలసాధన సమితి వ్యవస్థాపకులు దుశర్ల సత్యనారాయణ విజిలెన్స్ డిఎఫ్ఓ నాగభూషణం ఏఎస్పీ సైబర్ క్రైమ్ విజయకుమార్, డిఆర్ఓ వైవి గణేష్ , కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుభాష్ కాలమిస్ట్ పుల్లూరి సుధాకర్ జీవ వైవిధ్య మండలి జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మి పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్. జెవివి ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: ఎమ్మెల్యే



**తరంగాలు-రాయపర్తి**

కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, మండల ముఖ్య నాయకులు ముద్రబోయిన వెంకన్న ప్రమాదవశాత్తు గాయపడగా బుధవారం ఎమ్మెల్యే తిర్మలాయపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి బాగోగులు తెలుసుకొని పరామర్శించారు. తదుపరి జయరాం తండాకు చెందిన గుగులోత్ మారోని, పానిస్ తండాకు చెందిన భూక్య సుమలత ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎండి మహమూద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్లలో త్వరలో సెంట్రల్ లైటింగ్: మంత్రి శ్రీధర్ బాబు

**– గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి**



**తరంగాలు-మల్హర్ రావు**

మండల కేంద్రమైన తాడిచెర్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు భరోసా ఇచ్చారు.బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో గ్రామ దేవతల బొడ్రాయి శ్రీదేవి,భూదేవి,పోచమ్మ, పోత రాజుల విగ్రహం పున. ప్రతిష్ఠాపన సంవత్సరం గడిసిన సందర్భంగా మారు కొలుపు గ్రామస్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా దుద్దిళ్ల హాజరైన నేపథ్యంలో గ్రామస్తులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామదేవతలకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులతోపాటు యావత్ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు కిషన్ రావు పల్లి నుంచి ఆటవిమార్గం భూపాలపల్లి వరకు రోడ్డు, నాగులమ్మ నుంచి తాడిచెర్ల మానేరు బ్రిడ్జి వరకు సెంట్రల్ లైటింగ్ త్వరలోనే ఏర్పాటు చేయునట్లుగా తెలిపారు.అనంతరం ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తండ్రి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని కిషన్ రావుపల్లి నుంచి ఆటవిమార్గం గుండా భూపాలపల్లికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంజిఎం ఆస్పత్రిలో ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పర్యటన







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం విద్యుత్ అంతరాయం కావడంపై జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య బుధవారం ఎంజెఎం ఆస్పత్రిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఆసుపత్రిలో ఉన్న అన్ని జనరేటర్లు, అనుసంధానంలో ఉన్న వార్డ్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యుత్ అంతరాయం కు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ అంతరాయం జరిగిన సమయంలో ఎలాంటి వైద్య చికిత్సలను ఆపడం జరగలేదని సూపరింటెండెంట్ తెలిపారు .మంగళవారం సాయంత్రం 6.15 గంటలకు ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడగా ఎన్పీడీసీఎల్ అధికారులను సంప్రదించగా తక్షణమే వారు స్పందించి విద్యుత్ జంపర్లు సరిచేసి అదే రోజు రాత్రి 8.45 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని, డయాలసిస్ విభాగానికి తప్ప ఎమర్జెన్సీ వార్డులతో సహా అన్ని వార్డ్ లకు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని, డయాలసిస్ వార్డులో రిపేర్ లో ఉన్న జనరేటర్ ను మరమ్మత్తులు చేయడం జరిగిందని, సూపరింటెండెంట్ కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై, ఎంజీఎంలోని అన్ని జనరేటర్లు ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్ లు సక్రమంగా పనిచేసే విధంగా వివరాత్మక నివేదిక అందించాలని ఎన్పీడీసీఎల్ లను కోరడం జరిగిందన్నారు. డయాలసిస్ విభాగానికి సంబంధించిన జనరేటర్ పనిచేయక పోవడంపై సంజయ్ సమర్పించాల్సిందిగా ఎంజిఎం సూపర్డెంట్ ను ఆదేశించారు.ఆడిట్ రిపోర్ట్ ప్రకారం భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రమం తప్పకుండా మెంటేనేన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఇన్చార్జ్ సూపర్డెంట్ రామ్ కుమార్ రెడ్డి, ఎంపీడీసీఎల్ ఎస్ ఈ మధుసూదన్ రావు డి ఈ మల్లికార్జున్ ఏ డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంజీఎం ఆర్ ఎం ఓ లు సంబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం ..



**తరంగాలు- నెల్లికుదురు**

కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలగు పూర్ణచందర్ ఇటీవల మృతిచెందగా కుటుంబాన్ని సందర్శించి పరామర్శించినట్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న తెలిపారు బుధవారం మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర తో కలిసి మృతి చెందిన కీసాన్సిల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణ చందర్ కుటుంబ సభ్యులకు రూ 10,000 ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఒక నిమిషం మౌనం పాటించి పార్టీకి చేసిన గుర్తింప గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులను ఓదార్చినట్లు తెలిపారు ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు ఎంతో మందికి ఎన్నో రకాలైన సేవలు అందించాలని ఆయన సేవలకు ప్రతి ఒక్క రుణపడి ఉన్నామని అన్నారు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు నా వంతు సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రత్నపురం యాకయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులి వెంకన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య వెన్నం క్రాంతి రెడ్డి పులి నరసయ్య సలుగు హనుమంతు ఓ బి సి మండల అధ్యక్షులు ఆకుల నరసయ్య గ్రామ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి పాము వెంకన్న గుండెబోయిన మల్లయ్య చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**– ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఒడితల ప్రణవ్...**



**తరంగాలు /సంగెం**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించి శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ ఒడితల ప్రణవ్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టభద్రుల ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా ఒప్పించాలని,వివరిస్తూ సూచనలు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడం ద్వారా ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ పట్టభద్రులను ఓటు అడగాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని రాబోయే రోజులలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలోనూ, ఉద్యోగులకు పి ఆర్ సి ఇవ్వడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా నిలిచిందని, రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆదరణ కోల్పోయాయనిఅన్నారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించి చట్టసభలలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచాలని, ఈ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని నిరూపించుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి, 17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి సాల్మన్, నాయకులు జనగాం రమేష్,హరిబాబు,అంజన్ రావు,మెట్టుపల్లి రమేష్, ఆగపాటిరాజు, అచ్చనాగరాజు, ఇండ్ల రవి, అభిలాష్, ఐలయ్య, విలాసాగరం వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి






**-రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య..**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

సాధారణ లోకసభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తో కలసి కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు బందోబస్తు పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ యెనుమామూల వ్యవసాయ మార్కెట్ యార్డు లో జరగనున్న దృష్ట్యా కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. మీడియా సెంటర్ కు ప్రత్యేక హాల్ వసతులు టెలిఫోన్ ఎల్ఈడి స్క్రీన్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలన్నారు. రవాణా కోసం డైరీ కేసులు ఏర్పాటు చేసుకోవడం ప్రవేశద్వారం మళ్ళింపు కోసం భోజన, టాయిలెట్స్ సక్రమంగా ఏర్పాట్లు పత్యేక కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు.గుర్తింపు కార్డులు కలిగిన వ్యక్తులను మాత్రమే అనుమతించాల న్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలుత ఈవీఎంలను కౌంటింగ్ రూములకు షిఫ్ట్ చేసి కౌంటింగ్ ప్రారంభిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు ప్రత్యేక టేబుల్‌లను ఏర్పాటు చేసి తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపును పూర్తి చేస్తామన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో ప్రతి అసంబ్లీ సెగ్మెంట్కు టేబుల్స్ ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన సిబ్బంది విధులు కేటాయింపునకు మూడు దశల్లో ర్యాండమైజేషన్లు నిర్వహించి టేబుల్ వైజ్ సిబ్బందిని మూడో ర్యాండమైజేషన్లో ఎంపిక చేసయనున్నట్లు తెలిపారు.వీరిలో కౌంటర్ సూపర్‌వైజర్స్, మైక్రో అబ్జర్వర్లు, కౌంటర్ అసిస్టెంట్‌లు ఉంటారని తెలిపారు. వీరందరికీ గుర్తింపు కార్డులను జారీ చేస్తామని, అలాగే సంబంధిత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్‌ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు. జూన్ 4 ఉదయం ఎనిమిది గంటలకు ఓట్లు లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రౌండ్‌కు లెక్కింపు వివరాలను డిస్‌ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతోపాటు, ఎన్ కోర్ నందు అప్డేట్ చేస్తామన్నారు. లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు, ప్రజలు ఓట్లు లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.

**ఏనుమాముల మార్కెట్ యార్డులో ఏర్పాట్ల పరిశీలన**

అనంతరం ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పి ప్రావిణ్య జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పారదర్శకతతో కూడిన ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం పాటించే విధానంలో చేపట్టవలసిన వాటిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు స్ట్రాంగ్ రూమ్ వద్ద నిర్వహించే విధులపై చర్చించారు అనంతరం విజిటర్స్ రిజిస్టర్ లో వారు సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్ రెడ్డి, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఒక బ్లాక్ మెయిలర్ కి... ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న ఎన్నిక

**-రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి...**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...**





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత మాటలు వినే ఇప్పటికే ప్రజలు మోసపోయారు, కానీ రానున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో అందరూ గ్రాడ్యుయేట్స్ కూడా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్ కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ సోషల్ మీడియా వేదికగా చేసుకుని తాను ఒక ప్రశ్నించే గొంతు కానీ చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేసాడు, కానీ నేడు అదే సోషల్ మీడియా వేదిక తాను చేసినటువంటి అక్రమాలు బ్లాక్మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తూనే ఉన్నామన్నారు.కాబట్టి ఇలాంటి వ్యక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక గ్రాడ్యుయేట్ మీద ఉంది,కాబట్టి అద్భుతమైన వాగ్దాటి పోరాటపటిమ,ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీద ఉందన్నారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి వెంట వారి వెంట రసమయి బాలకిషన్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలెందర్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల నిర్వహణ సమర్థవంతంగా జరగాలి

**: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**-క్షేత్రస్థాయిలో కుక్కల శస్త్రచికిత్స కేంద్రం తో పాటు పార్కుల పరిశీలన....**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పార్కుల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా హనుమకొండ పరిధి హాసన్ పర్తి లో బల్దియా చే నిర్వహించబడుతున్న కుక్కల శస్త్రచికిత్స కేంద్రం తో పాటు శ్రీనగర్ కాలనీ పార్క్ శాంతి వనం తో పాటు వరంగల్ పరిధి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ముందు గల రీజనల్ లైబ్రరీ పార్కులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఇట్టి క్రమం లో కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ అధికారులకు తగు



సూచనలు చేస్తూ నగర వ్యాప్తం గా వీధి కుక్కల నియంత్రణకు చేపట్టే శస్త్ర చికిత్స లలో వేగం పెంచడంతో పాటు ప్రతిరోజు ఎక్కువ సంఖ్యలో ఆపరేషన్లు జరిగేలా చూడాలని, ప్రతిరోజు ఎక్కువ సంఖ్యలో కుక్కలు పట్టుకునేలా చూడడం తో పాటు ఆపరేషన్ లు నిర్వహించిన కుక్క లకు నియమబద్ధంగా స్టేరిలైజేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లను పరిశీలించే తరుణం లో సిబ్బందికి తగు సూచనలు చేస్తూ మాట్లాడిన కమీషనర్ పార్కుల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించి శుభ్రంగా ఉండేలా చూడాలని, నర్సరీలను తనిఖీ చేయడం జరుగుతుందని అందుకు సిద్ధం గా ఉండాలని నగరంలో కొన్ని పార్కులను టిఎల్ఎఫ్ వారికి నిర్వహణ కోసం అప్పగించడం జరిగిన నేపథ్యంలో అనుకున్న స్థాయిలో నిర్వహణ జరగడం లేదని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో హార్టికల్చర్ విభాగం నుండి సిబ్బందిని కేటాయించి సక్రమంగా పార్కుల నిర్వహణ జరిగేలా చూడాలని హెచ్ ఓ ను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్ వెటర్నరీ అధికారి డా. గోపాల్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి అశ్విని ప్రవల్లిక అనూహ తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ మెయిల్ రాజకీయాలను తరిమికొడదాం: ఎర్రబెల్లి దయాకర్ రావు



**తరంగాలు-రాయపర్తి**

రాష్ట్రంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలను విద్యావంతులు తరిమికొట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మి మోసపోయారని ఇప్పటికైనా విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. స్వరాష్ట్రాన్ని సాధించిన పార్టీతోనే నిరుద్యోగ సమస్య నెరవేరుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వేషాలు మూడు నాళ్ల ముచ్చటగానే కనుమరుగవుతుందన్నారు. రాష్ట్రంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తేరపడాలి అంటే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవాలని వివరించారు. ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ మండల అధ్య6నరసింహ నాయక్, ఉపాధ్యక్షుడు ఎండీ నాయిమ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: సీఐ వి. శంకర్



**తరంగాలు- గోవిందరావుపేట**

వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పసర పోలీస్ స్టేషన్ సి ఐ వి శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో విత్తన , పురుగు మందుల వ్యాపారులతో ఎస్ ఐ ఏ కమలాకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి సీఐ శంకర్ మాట్లాడారు. రానున్న ఖరీఫ్ సీజన్ ను ఉద్దేశించి వ్యాపారులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఖరీఫ్ లో రైతులు అధిక మొత్తంలో సాగు చేయడం ను దృష్టిలో ఉంచుకొని విత్తన వ్యాపారులు మేలైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, అమ్మిన ప్రతి పాకెట్ కు సరి అయిన బిల్లులు ఉండాలని చెప్పారు.తప్పకుండా తమ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, నాసిరకం విత్తనాలను, గడువు తీరిన మందులను రైతులకు అమ్మితే ఉపేక్షించేది లేదని,అటువంటి వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.ఈ సందర్భంగా ఎస్ ఐ కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి పొందిన విత్తన కంపెనీలు అమ్మే విత్తనాలను మాత్రమే మార్కెట్ లోకి తేవాలని , బోగస్ కంపెనీలు అమ్మే వాటిని ప్రోత్సహించ కూడదు అని , అన్ని రకాల పరీక్షలు విజయవంతం అయిన వాటిని మాత్రమే రైతులకు చేర్చడం విత్తన వ్యాపారుల బాధ్యత అని తెలియచేసారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై ప్రభుత్వం నిబంధన ప్రకారం కఠిన చర్యలు శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ దురాక్రమణ పై న్యాయ విచారణ జరిపించాలి: ఏఐఎస్ఎఫ్

**తరంగాలు- ధర్మసాగర్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ దురాక్రమణ పై న్యాయ విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాష బోయిన సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ మండల సమితి సమావేశం జిల్లా నాయకులు సీపతి వినయ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్ హాజరయ్యారు. మాట్లాడారు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఉన్న గ్రౌండ్ భూమిని కొంతమంది వ్యక్తులు తమ వ్యక్తిగత స్వార్థం కోసం కబ్జా చేశారని,దీనివల్ల కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఆటంకంగా మారిందని మండిపడ్డారు. దీనిలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని,దీనిపై ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి,తగు న్యాయ విచారణ చేసి జూనియర్ కళాశాల భూమిని రికవరీ అయ్యే విధంగా చర్యలు తీసుకోని ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని అన్నారు.భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## రొటీన్‌కు భిన్నంగా శ్రీవిష్ణు ..స్వాగ్


రొటీన్ సినిమాలకు భిన్నంగా తనకంటూ డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ విజయాలను అందుకుంటున్నాడు టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు. ఈ హీరో ప్రస్తుతం స్వాగ్ అనే సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. బోరింగ్ కథలకు టాటా చెబుతూ! సరికొత్త పంథాలో అచ్చ తెలుగు సినిమా అంటూ ఇప్పటికే గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఎగ్జైటింగ్ అప్‌డేట్‌లు త్వరలోనే ఇవ్వబోతున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహారిస్తుండగా.. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహించబోతున్నాడు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుంది. జూలై మొదటి వారంలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## దేవర చిత్రంలో అవకాశం ఓ అదృష్టం

### పాత్ర గురించి వివరించిన జాన్వీ కపూర్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామా ఫిల్మ్ 'దేవర' చిత్రంతో బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తన తాజా చిత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో 'దేవర'లో పాత్ర గురించి మాట్లాడారు. 'ఇందులో 'తంగం' పాత్ర పోషిస్తున్నాను. అది ఎంతో వినోదాత్మకంగా ఉంటుంది. ఇప్పటి వరకు చేసిన షూటింగ్ చాలా సరదాగా జరిగింది. సెట్‌లోని వారంతా నాపై ఎంతో ప్రేమగా ఉంటారు. చిత్రయూనిట్ అంకితభావానికి ఆశ్చర్యపోయాను. ఇది విభిన్నమైన కథ. అందంగా, ప్రత్యేకంగా ఉంటుంది. 'దేవర'లో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇంత మంచి చిత్రంలో నటించే అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు' అని చెప్పారు. తాజాగా ఈ సినిమాలో తొలి పాటను విడుదల చేయగా దానికి మంచి ప్రేక్షకాదరణ లభించింది. త్వరలోనే రెండో పాట విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఓ సందర్భంలో దర్శకుడు ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఎన్టీఆర్, ఆయన అభిమానులకు 'దేవర' ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పడంతో దీనిపై అంచనాలు రెట్టింపయ్యాయి. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తోన్న ఈ చిత్రంలో శ్రీకాంత్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్ర మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.






## విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ట్రైలర్ లాంచ్ ఎక్కడంటే..?

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ నటిస్తోన్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సారి వాయిదా ఏం లేదు. మే 31న పక్కా వస్తోంది.. అంటూ విశ్వక్ సేన్ ఇటీవలే షేర్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. మా లంకల రత్న గ్యాంగ్ ఇంటెన్స్ యాక్షన్ పార్టును చూసేందుకు రెడీగా ఉండండి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ట్రైలర్‌ను మే 25న ఆర్‌టీసీ ఎక్స్ రోడ్స్‌లోని దేవి థియేటర్‌లో సాయంత్రం 4:06 గంటల నుంచి లాంఛ్ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ షేర్ చేసిన మాస్ కా దాస్ అండ్ హీరోయిన్స్ నయా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. అడవికి గొడ్డలి బ్యాడ్.. కడుపుకి అంబలి బ్యాడ్.. మట్టికి నాగలి బ్యాడ్ అంటూ సాగే మరో పాట సినిమాకు హైలెట్‌గా నిలిచేలా సాగుతోంది మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న లుక్, హీరోహీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ లంకల రత్నగా ఊరమాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

## అరియానా ఫోజులకు.. ఫ్యూజులు అవుట్ అవ్వాల్సిందే

బిగ్ బాస్ గేమ్ షోతో చాలా మంది మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అలాంటివారిలో అరియానా గ్లోరీ. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బిగ్ బాస్ కు రాక ముందు అర్జీవితో ఓ ఇంటర్వ్యూ చేసింది. ఆ ఇంటర్వ్యూ వైరల్ అవ్వడంతో ఈ అమ్మడి పేరు కాస్త గట్టిగానే వినిపించింది. ఆతర్వాత బిగ్ బాస్ లో ఛాన్స్ అందుకుంది. బిగ్ బాస్ హౌస్ లోకి బోల్డ్ బ్యూటీ అంటూ ఎంట్రీ ఇచ్చింది. అన్నట్టుగానే తన అందంతో ఆకట్టుకుంది. అలాగే తన ఆట తీరుతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత మరోసారి అర్జీవితో బోల్డ్ ఇంటర్వ్యూ చేసింది. ఈ ఇంటర్వ్యూ తర్వాత అరియానా క్రేజ్ మరింత పెరిగిపోయింది. పలు టీవీ షోల్లో సందడి చేసిన అరియానా సోషల్ మీడియా ద్వారా అభిమానులను అలరిస్తుంది. తన అందచందాలతో అభిమానులకు కనువిందు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. సోషల్ మీడియాలో సెగలు పుట్టించే ఫోటోలు షేర్ చేస్తుంది ఈ చిన్నది. తాజాగా మరోసారి తన గ్లామర్ తో కుర్రాళ్లకు గాలం వేసింది. ఓ రేంజ్ లో వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ ఫొటోల్లో అరియానా మరింత అందంగా కనిపిస్తుంది.





## అనుష్కతో సినిమా తీస్తా: నిర్మాత బషీద్

అనుష్క ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేస్టున్నట్లు నిర్మాత ఎస్ కే బషీద్ తెలిపారు. 2007లో అల్లరి నరేష్, వేణు హీరోలుగా 'అల్లరే అల్లరి' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలుపెట్టిన ఎస్ కే బషీద్.. ఆ తర్వాత పలు చిత్రాలను నిర్మించారు. తన కొత్త సినిమా విశేషాలను తాజాగా హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన చెప్పు కొచ్చారు. అల్లరే అల్లరి సినిమాతో నిర్మాతగా చిత్ర పరిశ్రమకు వచ్చాను. వ్యాపారవేత్తగా, నిర్మాతగా కొనసాగుతున్నాను. దర్శకుడు సురేష్ కృష్ణ దర్శకత్వంలో విజయేంద్రప్రసాద్ కథతో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపోజిషన్ జరుగుతోంది. ఆ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తానన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**